


కొబ్బర్నూనె ఎరగని కొబ్బ ప్పీచులాంటి జుట్టు! పొట్టమీదకు ఉండే జాకెట్టు! మొలతాడులోకి దోపి రెండు అంచులూ లాగి ముడేసుకున్న లాగు! మాలక్ష్మి పేరుకీ ఆకారానికీ పోలికలేదు.

నారాయణమూర్తిది నాలుగ్గదుల మండువా లోగిలి.

అంతయింటినీ ఊడవటం దగ్గర్నుంచి, మండువా పదిహేనురోజులకోసారి అలకడం! వచ్చేపోయే చుట్టాలతో దఫాకి ఆరుగా లేచే అంట్లకంచాలను రెండు పూటలా గడ్డీయిసకా వేసి పామిపామి కడగటం; పెద్దపెద్ద బొజ్జలతో కదలలేని పెద్దలకూ చకచకా పరుగెత్తే వయసులో వాళ్ళకూ బాల్చీలతో వేడినీళ్ళు స్నానాలకు తొరపటం; ఉప్పూ పప్పూ పాలూ పెరుగూ ఇంట్లోంచీ బంటట నుంచీ తరలించటం; సాయంకాలమయ్యే సరికి కిరసనాయిలు దీపంబుడ్లనూ హరికెన్ లాంతర్లనూ చేర్చి ముగ్గుతోనూ గుడ్డతోనూ చిమ్నీలు తుడవటం; వంటలవేళ మైల పడకుండా కుక్కలను కొట్టడం... వగైరా వగైరా పనులకు 'చేదోడు వాదోడుగా' ఉండేందుకు 'పారమార్థిక దృష్టితో' 'ఆ మాత్రం అన్నం పడేస్తే విశ్వాసంగా పడుంటుందన్న' భావనతో కుదుర్చుకున్న ఆ పిల్ల వయసు పన్నెండు.

ఆ పిల్ల జీవితంలోకి ఆ రోజు ఓ కొత్త ప్రాణి ప్రవేశించింది.

అది నారాయణ మూర్తి మూడో కొడుకు మాధవరావు పెద్దకూతురు రాజ్యలక్ష్మి. శ్యామల అయిదో నెల బాలింతరాలు. ప్రయాణంలో ఒళ్ళంతా హూనమయిందని భర్త మీద విసుక్కుంటూ ఆ రోజు సాయంత్రమే దిగబడింది.

వరండాలో మంచం వాల్చుకుని పిల్లకి పాలిస్తున్న శ్యామలతో మాట్లాడుతోంది కామేశ్వరి. తండ్రీ కొడుకూ వీధిలో కూర్చుని కబుర్లలో ఉన్నారు. శ్యామల కడుపు చలవ కోసం తెచ్చుకున్న చలిమిడీ, మిఠాయీ, జంతికలూ, పసుపూ, కుంకుమలూ చూసి తృప్తిపడింది పెద్దావిడ. మరుసటి రోజు ఊరివాళ్ళకు పంచిపెట్టడం గురించి కోడలితో ముచ్చటిస్తోంది.

పల్లెటూరి రాత్రి ఏడుగంటలకే మొదల యింది.

కరెంటు యింకా రాని గ్రామానికి పిలవని పేరంటంలా వచ్చేసింది చీకటి.

సరిగ్గా అలాంటి సమయంలో కెవ్వుమన్న అరుపు మండువా లోనించి వీధిలో వాళ్ళనూ పెరటిలో వాళ్ళనూ చుట్టుముట్టింది.

అంతా చేరేసరికి కిరోసిన్ లాంతరు వెలుతుర్లో భయానకంగా ఏడుస్తోంది రాజ్యలక్ష్మి. 'అమ్మతల్లో అమ్మతల్లో ఏమయింది తల్లో' అంటూ వెళ్ళి కామేశ్వరి పిల్లను చేతుల్లోకి తీసుకొంది.

బిక్కమొహం వేసుకుని చూస్తున్న మాలక్ష్మి ఆమె కంటబడింది.

"నీ మొహం తగలెయ్యా! జ్యేష్టాదేవి! ఏం చేసావే దాన్ని?"

"దీపం ఎలిగించి పట్టు కొస్తానానండి! ఏడిచేసారండమ్మాయి గోరు..."

కరెంటు వెలుతుర్లో పగలుకీ రాత్రికీ భేదం తెలియని ఆ పసిపిల్ల, మధ్య గదిలోంచి మండువాలోకి వస్తూ ఎవరూ లేక పోవటంతో జడుసుకుంది. ఆ సంగతి చెప్పటానికి ఒకరికి నోరు లేదు. ఒకరికి గ్రహింపు లేదు.

అనేక విధాలుగా ప్రశ్నించి ... విసిగారు పెద్దలు 'దొంగముండ భయపెట్టినట్టుంది...' అని నిర్ధరించుకున్నారు. 'యింకెప్పుడూ భయపెట్టకు...' అంటూ హెచ్చరించారు.

మర్నాడంతా రాజ్యలక్ష్మికి జ్వరం కాసింది.

పెద్దావిడ దగ్గరకు చేరలేదు. తల్లికి చంటిపిల్ల. మగవాళ్ళకు పనులు. రాజ్యాన్ని ఉయ్యాలలో వేసి ఊపేపని మాలక్ష్మి మీద పడింది. పెసరకాడల్లాంటి వేళ్ళూ నున్నటి బుగ్గలూ కత్తిరించిన జుత్తూ చక్రాల్లాంటి కళ్ళూ ఉన్న రాజ్యం మాలక్ష్మికి ఎంతో నచ్చేసింది. విడవకుండా ఆ పిల్లను భుజాన వేసుకుంది.

'దొంగముండ... పని ఎగ్గొట్టడానికి ఎలా ఎత్తులు వేస్తుందో చూసావా!" అంటూ కొడలుతో వేళాకోళంగా అంది కామేశ్వరి. పిల్ల తనని చేరనీయక పోటం ఆవిడకి బాధగా ఉంది.

సాయంత్రానికి కొంచెం జ్వరం నిమ్మళించింది. రాజ్యం అటూ యిటూ తిరుగుతూ అదీ యిదీ నోట్లో పెట్టుకుంటోంది. దాంతో మాలక్ష్మి మీద ఆ పిల్ల పనంతా పడింది. మర్నాడు కసిన్ని మెతుకులు పంట గరిచింది. ఇంత కొబ్బర్నూనె చుక్క మాలక్ష్మి చేతిలో వేసారు. ఇన్ని కుంకుడు కాయలు పడేసి కొట్టుకుని స్నానం చెయ్యమన్నారు. పాత జాకెట్టు శ్యామల యిచ్చింది. ఈ మార్పులతో వాళ్ళిద్దరి మధ్యా చేరిక పెరిగింది.

"వెళ్ళిపోతానని వాడనడం బాగుంది. మీరు ఊ! ఆ! అనకపోడం బాగుంది. మీ తాతగారి తద్దినం వచ్చే విదియ రోజున. ఇంకెన్నాళ్ళూ నాలుగురోజులే - ఉండిపో!" అంది తల్లి కొడుకు ప్రయాణం సంగతి ప్రస్తావించగానే!

నారాయణకి కొడుకు నాస్తిక భావాలు తెలుసు. ఆయన అనుకున్నట్టే మాధవరావు అదేంకుదరదన్నాడు.

'-నువ్వయినా చెప్పమ్మా!' అంటూ పెద్దరికం శ్యామల మీదపెట్టింది. "-అన్నాళ్ళు బట్టి పెంచిన మీ మాటకు ఆపాటి విలవ...! నిన్న నొచ్చిన దాన్ని నేను... ఏంటో మీ పిచ్చి..." అంది. 'పెద్దాళ్ళు చిన్న బుచ్చుకుంటారు! నాల్గురోజులేగా " అని మనస్ఫూర్తిగానే అంది.

'పని తప్పుతుందని నీ ఎత్తు -" అన్నాడు నవ్వుతూ భర్త.

శ్యామల కళ్ళనీళ్ళు పెట్టుకుని లోపలికి పోయింది ఉక్రోషంగా! 'నీ వెధవ భావాలు నాకు తెలుసులేరా! పెళ్ళాన్నేడిపించటం ఘనకార్యమనుకోకు!' అంటూ తండ్రి లేవటంతో మాధవరావు ఓ మడత పేచీ వేశాడు.

'ఇప్పట్లో కలుసుకోంగదా - అన్నయ్యల తమ్ముడికీ రాయండి! వాళ్ళొస్తానంటే నేను ఉంటాను -"

రాసిపడేసాడు నారాయణమూర్తి.

హైదరాబాద్‌లో ఉన్న రెండోకొడుకు ప్రసాదరావు అమెరికాలో చదివాడు. ఒక పెద్ద కంపెనీలో ఎగ్జిక్యూటివ్. పిల్లలు తాతగారి పల్లెటూరినీ చూడాలనిపట్టుపట్టారు. వస్తున్నా టెలిగ్రాం పడేసాడు.

పెద్దకొడుకు ఖరగ్‌పూర్‌లో రైల్వేలో ప

యూనియన్ లీడర్. ఇద్దరు పిల్లలు. పెళ్ళాం కొంచెం రోగిష్టిది. పాసులుండటం వల్ల ఏడాదికి రెండు సార్లయినా వస్తుంటాడు. తానూ వస్తున్నాని రాసాడు హయగ్రీవరావు.

ఆఖరు వాడు రామచంద్ర. చదువు అబ్బలేదు. గోకారం దగ్గర ఏజన్సీలో ఓ కొట్టు పెట్టాడు. చింతపండు, కుంకుడు కాయలూ ముషిని చెక్కలూ రహస్యంగా కొని బయటికి పంపుతాడు. పెళ్ళాం, తకు పిల్లలు లేరు. ఆమె కలుపుగోరు మనిషి కాదు. మిగిలిన పచ్చడో ఆవకాయో పెట్టి మనుషులను చేరదీయడం ఆమెకు రాదు. ఆమెకు మొగుడి వ్యాపారం నచ్చింది గాదు. అత్తరి ఊళ్ళోనే ఉండిపోదామంటే ఆమెకు కష్టం. నగానట్రా చేయించి మెళ్ళో వేస్తున్నా ఆ ఊరు జీవితం ఆమెకు దుర్భరంగా ఉంది. మామగారినించి ఉత్తరం రాగానే సీత వెళ్దామని పోరు ఆరంభించింది. 'పచ్చీపావలా డబ్బులూ పోతాయి - ఎందుకొచ్చిన ప్రయాణాలూ, అంటూ నసిగాడు కాని సీత వినలేదు.

**: 2 :**

అందరూ చేరేసరికి యిల్లంతా నిండుగా వుంది.

రామాన్ని యిక్కడే వుండమని చెప్పండ్రా అంటాడు తండ్రి. తండ్రీ కొడుకుల మధ్య ఆవిషయం నలుగుతోంది. "వాడు యిక్కడే తిష్టవేస్తే ఉన్నవన్నీ అమ్మేసి మనకి జోలిమిగులుస్తాడు -" అన్న ధోరణిలో తమ్ముళ్ళతో మాట్లాడుతున్నాడు హయగ్రీవం.

పిల్లల హడావుడి చెప్పనలవి కాకుండా ఉంది. చెరువూ పొలాలూ చెరుకతోటలూ గుడీ కరెంటు లేనీ గదులూ బురదగా ఉండే రోడ్లూ ప్రతిదీ పట్నం పిల్లలకు తమాషాయే!

అంతా కళ్ళముందుండే సరికి కామేశ్వరికి ఒకటే పండగిగా ఉంది. అమెరిక కొడుకు పెళ్ళాం పల్లెటూళ్ళోనే పుట్టినా భర్త జీతం వల్లో అమెరికా చూడటం వల్లో యింట్లో చిన్న మెత్తు పని ముట్టుకొనేది గాదు. అది నచ్చకపోయినా అత్తగారుగా తనని మన్నించాలని ఆవిడకోరిక. మాట వినకపోయినా, వినటం లేదని ఎవరూ గుర్తించకూడదని ఆవిడ తాపత్రయం. అంతా వంటింట్లోంచి తూంచే మాలక్ష్మి చేత కోడలికి కాఫీ పంపించేది కామేశ్వరి.

"ఏమిటండీ ఆవిడ?" పెద్ద తోటికోడలు దగ్గర సీత అంది.

"అవును" అంది ఆవిడ ఆయాసపడుతూ.

"ఆవిడకేనా డబ్బుంట! ఆ మాత్రం నా మొగుడూ తెస్తున్నాడు"

"అత్తయ్యాగారే చేయిస్తోంద ఒకోట మెందుకు సీతా" అంది శ్యామల.

"లేకపోతే ఆ పనిముండకే పుట్టిందా ఆ బుద్ధి?"

> **కథలు వ్రాయడం ఎలా?**
>
> అసలు చిన్న కథ సాహిత్య ప్రపంచంలో తనకి తానై నిలవాలంటే ఒక ముఖ్యమైన అంశం వుంది. అసలీ కథ ఎందుకు చెప్పవలసి వచ్చింది అని ప్రశ్నించుకుందాం. ఆ కథ ఉనికికి హేతువే, ఆ కథకి ఆయువు పట్టు.
>
> ఏ ఒక్క పరిస్థితినైనా, రచయిత తన మానసిక వాతావరణంలోకి తెచ్చుకుని, తన ప్రత్యేక దృష్టితో ఈ అవస్థను చూచి, విమర్శించి, అనుభవించి చదువరికి అంద జెయ్యడం అతని కర్తవ్యం.
>
> – కళ్యాణ సుందరీ జగన్నాథ్.
>
> శార్వరి సంకలనం నుంచి

"ఏమో మరి! తీసుకెళ్లాననుంటారావిడ. ఈ గుంట ముండతో అనీసరికి అన్ని ఒత్తుళ్లూ ఒత్తుతోంది!"

"చాల్లెస్తూ శ్యామలక్కా! ఇంతోటి ముండా ఎక్కడా దొరకదూ.. యీవిడ గారే దాన్ని మంచి చేసుకుందంటావ్..."

"నువ్వు చిన్నదానివి. నీకు తెలవదు. ఆ పిల్ల ముండ పనిమంతురాలు. మీ బావగారితో వచ్చిన దగ్గర్నుంచి పోరుతున్నాను. తీసుకు పోదామండీ అని. వింటేనా! హైదరాబాద్ లో వందలు వందలు పొయ్యాలి. ఇంత పోసినా ఒళ్ళు వంచి చెయ్యరు. చెయ్యివాటు తనం జాస్తిట-"

సీత ఆలోచనగా తలూపింది.

"గొడవా.. గోలా ఉండదు! నువ్వన్నదీ నిజమే శ్యామలా"- అంది పెద్ద తోటి కోడలు

ఆ రాత్రి మళ్ళీ మొగుడిని కదిపింది శ్యామల

"ఓ పిల్లను తెచ్చి యింట్లో పెట్టు కోటమంటే మాటలు కాదు. అందులోనూ రేపో మాపో యీడేరేలా ఉందది. లేనిపోని తద్దినం-"

"చాకలికి పది! పనిమనిషికి ఆరు! పాలు తెచ్చేదానికి నాలుగు! ఇవన్నీ యిదే చేస్తుంది గదా! యీడేరట మంటారా! మిమ్మల్నేం అనుమానించన్లెండి-"


"ఆడవాళ్ళకి ఎంత తోస్తే అంత! యిరవై మిగుల్తామని సంబడవే గాని.. ఏం పట్టవు! ఇక్కడున్నట్టు ఒంటిమీద బట్టల్లేకుండా మన యింట్లో ఎలా మసలుతుంది! బట్టలూ, పాతలూ, సినిమాలూ ఎన్ని చూడాలి...! పదిమందుండే కొంపలో మిగిలింది తిని బతుకుతుందిగాని పైసాపైసాకి చూస్కునే మనకిది లగ్జరీ-"


శ్యామల పిల్లకి ఏడాది వచ్చేవరకూ ఉంచుకుందామని పట్టుపట్టింది. 'వాళ్ళమ్మ ఒప్పు కోవాలి గదా. చూద్దాం' అన్నాడు అఖరుకి. "నాలుగే నాలుగు నెలలు" అన్నాడు హెచ్చరిస్తూ.

ఆరాత్రి ప్రసాదరావు పెళ్ళాం కాంతంతో మాలక్ష్మి గురించి ప్రస్తావించాడు.

"ఆ గర్ల్ గుడ్ గానే ఉందిగాని మరీ అగ్లీగా ఉందండీ" అంది కాంతం లిప్స్టిక్ రాసుకుంటూ!

"సిల్లీగాల్! ఆ మాత్రం పనిపిల్లను దిద్దుకోకపోతే మన ఇంటలిజన్స్ ఎందుకూ! ఆయాకి మూడొందలు-! వంట నేర్పితే అసలు సమస్యే ఉండదు. మనం ట్రైన్ చెయ్యాలి.. బట్టలు పడేస్తే అదే బాగుంటుంది"






"మీరు జీనియస్సండి..." అంది భార్య.

హయగ్రీవంతో భార్య ప్రస్తావించింది. మాలక్ష్మిని పరిశీలనగా చూసాడు. 'ఎదుగుతోందికూడా" అనుకున్నాడు నలభై నాలుగేళ్ళ చిరుబొజ్జను తడుముకుంటూ! "చీటి మాటికి జీతం పెంచమనదూ - పనిమానేస్తానని బెదిరించదూ" అన్నాడు యూనియన్ లీడర్ హయగ్రీవం. 'అమ్మతో మాట్లాడతాన్లే-" అని అభయ హస్తమిచ్చాడు.

సీత మాత్రం రామచంద్రాన్ని అడగలేదు. దేని కిమ్మత్తు ఎంతో అంచనా వెయ్యగల రామచంద్రమే భార్యతో అన్నాడు " మన దగ్గరుంచుకుంటే ఎలా ఉంటుందీ?" ...జనుడు తెచ్చిన చింతపండుకి ధరకట్టే గొంతుతో!

మొగుడి మాటకి సీత మూతి ముప్పై వంకరలు తిప్పింది -" నాకు కాపలాగా ఉంటుంది-" అంది పుల్ల విరుపుగా

"నీ మీద నాకేం అనుమానం లేదు. ఆ పల్లెటూళ్ళో నీకంటికి ఏ సొగసుగాడూ కనపడడు-"

"అందుకే గదా పట్నం పోదామంటే వినరు"

రామచంద్రం గొడవ పెంచలేదు. "నీ యిష్టం. నీ కోసమే చెప్పాను" అన్నాడు. సీత మాట్లాడలేదు. "అమ్మతో మాట్లాడతాను"- పక్కకి తిరిగి పడుకున్నాడు.

: 3 :

"వాళ్ళ అమ్మకి ఆరుగురు సంతానం. అమ్మక్కాగా అన్నీ అమురుతాయంటే ఒప్పుకోక చస్తుందా! నేను చెపుతాన్లే-" అంది తల్లి. హయగ్రీవంతో! మిగిలినవాళ్ళూ చర్చాయగా అనేసరికి ఆలోచనలో పడింది. "ముండాగుంట ముండకి ఎవరితో ఉండాలనుందో చూద్దాంలే!" అని తప్పించుకుంది.

ఇలా తనగురించి చర్చలు జరుగుతుండగా పిల్లలందరికి మాలక్ష్మి చేరువయింది. రాజ్యలక్ష్మి ఆ పిల్లను గిల్లేది.. వెకిలిగా నవ్వుతూ తప్పించుకునేది గాని కసిరేది కాదు. కొట్టు మీదకు తీసుకుపోయేది. కొసరుగా చేతిలో పడేసిన ఒతానీలో బోడశనగలో రాజ్యానికి పెట్టేది. పిల్లలని చేలోకి చెరువు గట్టుమీదికి మామిడి తోటలోకీ తీసుకువెళ్ళేది. చెరుకు తొక్కలు తీసి ముక్కలు చేసి గ్లాసులో పోసి యిచ్చేది.

ఆ రోజు తద్దినం.

మంత్రాలు పెరట్లోనూ, పేకాట వీధిలోనూ ఊపు అందుకున్నాయి. పిల్లలు మందువాలో చేరి అరుస్తూ గోలగా పరుగులు తీస్తున్నారు. పేకలో చెయ్యి డౌనుగా ఉన్నవాళ్ళు పిల్లల మీద కేకలు వేస్తున్నారు.

రెండు రోజుల నుంచీ రాజ్యలక్ష్మికి విరోచనాలు. చీలిగా ఏడుస్తోంది. మడి కట్టుకున్న ఆడవాళ్లు వంటలోనూ, కట్టుకోని వాళ్ల కబుర్లలోనూ ఉన్నారు. పెద్దవాళ్ల కేకలకి పిల్లల్ని వడమటి వేపు దొడ్డిలోకి తీసుకుపోయింది. మాలక్ష్మి అక్కడ పాకలో గానుగ చుట్టూ చేరారు. పనుల్లేక పోవడం వల్ల చేలో ఎండకూ వానకూ తడవకుండా దానిని యింటికి తెప్పించాడు నారాయణమూర్తి.

పళ్ళ చక్రాల మీద గానుగ మరల మీదా చేతులు వేయిస్తూంటే చంకలోనున్న రాజ్యంకి తమాషాగా ఉండి నవ్వుతోంది. ప్రసాదరావు కొడుక్కి హైదరాబాదులో కనిపించని వస్తువులు, ఆటలూ ఉషారుగా ఉన్నాయి. వాడూ అక్కడ చేరాడు.

"వ్వాటీజ్ దిస్... ఏంటిది? " అన్నాడు.

'గానుగండి.. యిక్కడ బెల్లు యేత్తారండి. యిందులో సెరుకులు ఎడతారండి. రసం వొత్తాదండి.." చెప్పకు పోతోంది మాలక్ష్మి.

కుర్రాడు వింటూ ఒక్కసారిగా చక్రాన్ని తిప్పాడు.

"అమ్మా!" అంటూ బిగ్గరగా అరిచింది మాలక్ష్మి.

కేకలు. అరుపులు. జనం. పుల్లి వెనక్కి తిప్పి వేలాడుతున్న కుడిచేతిని పళ్ళ చక్రాల మధ్యనుంచి బయటికి లాగారు.

"కాఫీపొడి వేసి కట్టండి-"

"కిర్లంపూడి తీసుకెళ్లండి-"

"వీళ్ళమ్మ ఎక్కడ చచ్చిందీ-?"

"ఊడుపులుగాత్తల్లి! ఎల్లింది?"

"యింకా నయం చంటి తల్లి చెయ్యి పడలేదు"

"ఏంటండీ బాబయ్యగారూ! ఏంటి ఘోరం?

"కర్మండీ -- చేసుకున్న కర్మ-"

"దాని కర్మగాదండీ- మీ తద్దినానికి వొచ్చిన కర్మ-"

"రక్తం కట్టిందా?"

"కట్టు బాగా కట్టాడండీ కుర్ర డాక్టరు! పట్నాల్లో డిగ్రీలుంటాయి గాని వైద్యం ఉండదండీ-"

"బ్రాందీ పట్టించండి ముండకి"

"అబ్బాయిగోరు అనడమేంటి - వాడికేం తెలుసూ?"

"అలా పడుకుంటుంది లెండి - మళ్ళీ మడులూ స్నానాలూ కానివ్వండి - పిల్లలు ఆకలికి ఆగలేరు - పదండి పదండి!"

గడ్డిమీద గోనెవేసి మాలక్ష్మిని పడుకోబెట్టారు. రాజ్యం ఆ పిల్ల పక్కనే చేరింది. ప్రసాదరావు కొడుకు భయపడిపోతే ఆరిసెయిచ్చి ఊరుకోబెట్టించింది కామేశ్వరి మడిని ఖాతరు చెయ్యకుండా!

పేకాట మొదలయింది.

"ఏం చేద్దాం తమ్ముడూ!" అన్నాడు హయగ్రీవం.

"నాన్నగారున్నారుగా చూసుకుంటారూ". అన్నాడు ప్రసాదరావు.

"యూనియన్ లీడరువి. కాంపెన్సేషన్ రూల్స్ నీకు తెలియవేంటి?" ఓ బావగారు వేళాకోళమాడారు.

"యిప్పుడు జోకు లేంటి బావా! ఊళ్ళోవాళ్లు మీరు! మాకు చెప్పాలి." అన్నాడు మాధవరావు.

"నాస్తికుడివి కాదోయ్! 'దానికర్మ! దేవం అలారాసిపెట్టాడు' అని వదిలెయ్యగలవుటోయ్ బావా! మీ అన్న యిలాంటి ఏక్సిడెంట్స్ ఎన్ని మానేజ్ చెయ్యలేదూ-! వే మెందుకూ?" అన్నాడు ఆ బావగారు 'దొరికార్రా మీరు' అన్న ధోరణిలో!

"ఊరెకోండయ్యా! తలో కాస్త మనసుకి తోచింది ధర్మం చేస్తే చాలండబ్బాయిగారూ!

ఆళ్ళ పొట్లేవో ఆళ్ళే పడతారూ! ల్లెటూళ్ళలో
రూలు సేంటి?" పేకాట చుట్టూ రిన వాళ్ళలో
ఓ పెద్దరైతు అందుకున్నాడు.

ధర్మం - తలోకాస్తా అనేసరికి రామచంద్రం కొంచెం క పరపడ్డాడు. పేకాటలో మిగిలితే చూద్దాంలే అ ుకున్నాడు.

ఇంతట్లో మాలక్ష్మి తల్లిని వె టబెట్టుకుని ఓ మనిషి పొలం నుంచి వచ్చిం .

'తల్లో! తల్లో' అంటూ ర ాలు తీస్తూ గుండెలు అవిసెలా ఏడుస్తో ి ఆతల్లి. మూలుగుతున్న బిడ్డను కదుపలేం ంది. విరిగిన చెయ్యి కలుక్కుమంది. ఏడుపు ందుకుంది మాలక్ష్మి. వాళ్ళకి తోడుగా చేరినమనిషి కొంతసేపు ఏడిచి - 'అమ్మగారేరే' అని ఆరా తీసింది.

"నీ మొహం తగలెయ్యా! ఆ డ మడిలో ఉన్నారు. ఇప్పుడెలా కనిపిస్తారు - ఆగు!" అంది ఒకావిడ.

"ఆ పిల్ల బెగిలిపోయింది తల్లీ! నీ బండయినా కట్టి కిర్లంపూడి పంపమని చెప్పండమ్మా!"

"బావుందే - నీ పెత్తనం! ద్దాయనకి తెలీదంటావా? పట్నం నుంచి వ చ్చారు గదా అని అరికాలి కింద మంటలు పె ద్దామనా? ఓగంట ఆగండి! భోజనాలయ క ఆయనే చేస్తారు చెయ్యాల్సింది. వెళ్ళి అక్క డకూచో" అంది. ఆవిడ నారాయణమూ పెత్తంద్రి కోడలు పేరమ్మ. "చూసారా దీ ధార్ష్టికం! వాళ్ళకేం తెలుస్తుందిక్కడ 'డవలూ- అయినా తిన్నగా ఉండక అక్క డ కెందు కెళ్ళాలీ-" అలా విషయాన్ని కమ్ము కు వస్తోంది పేరమ్మ.

"-రేపు వెళ్తారు కదా! దా న్ని మీతో తీసుకుపోయి వైద్యం చేయించ కోండి - మీతోటే పడుంటుంది" అంది అత్తగారు కోడళ్ళలో వాళ్ళను బయటకు లా లన్నట్టు.

"నేనే చేసుకోలేను ఇదో బరు ?" అంది పెద్దకోడలు- "వో! మా చిల్డ్రన్ అదంటే హేటింగ్!" అంది రెండో ఆవిడ.

చంటి పిల్ల తల్లిని. అది చేస్తుందని ఆశపడ్డాను గానీ-" అంది శ్యామల

"మా పూళ్ళో ఆసుపత్రి లేద -" అంది సీత.

"తెలివయిన వాళ్ళే పీనుగుల్ల ా మీరు" నవ్వుతూ అని మడిచెడకుండా వ ంల వేపు వెళ్ళి కంజాయింపులో పడింది కా ర్వరి.

"ఈవిడ తక్కువదేంగాదు." ంది సీత తోటి కోడళ్ళతో.

మాలక్ష్మి మూలుగుతోంది. తల్లి దుస్తోంది. తోడున్న మనిషి సముదాయిస్తోం . పేకాట సాగుతోంది. చర్చలు నడుస న్నాయి. పైలోకాలోని పితృదేవతలకు ులుపులు

> కథలు వ్రాయడం ఎలా?
>
> వ్రాసేటప్పుడు నా హృదయంలో గొప్ప ఉత్సాహం, ఉద్రేకం మండుతూ ఉంటుంది.
>
> – చలం.
>
> శార్వరి సంకలనం నుంచి

వెళ్తున్నాయి. వంటలు అవుతున్నాయి.

అన్నీ అలా అవుతూండగా పాలికాపు చంద్రయ్య బండిని తెచ్చి పడమర వేపు దొడ్డి గుమ్మం ముందు ఆపాడు. అతను జరిగిన ప్రమాదాన్ని వింటూనే బండి మీదున్న నారుని ఖాళీ చేయించాడు. ఊడుపుల కార్యక్రమాన్ని కళ్ళన్నీ చిన్న పాలికాపుకి అప్పజెప్పి బండి తోలుకుని యింటికి వచ్చాడు.

ఇంటి దగ్గర అంతా మామూలుగా ఉండటంతో చంద్రం పెద్ద దెబ్బ కాదనుకున్నాడు. మాలక్ష్మి పరిస్థితి చూసాక అతనికి కాళ్ళూ చేతులూ వణికాయి.

"బండెవడు తోలుకు రమ్మన్నాడురా నిన్ను" అంది పేరమ్మ.

"అవేటి తల్లీ - అంత పెమాదంగా ఉంటేను..--

"అందుకే బాపన కమతమన్నార్రా! అయినా బావగార్చిన లోకువ! బావుంది... నువ్వే తీసుకెళ్తావా దాన్ని ఆస్పత్రికి.." అంటూ మాట్లాడుతూనే ఉంది.

మాలక్ష్మి మూలుగుతో తల్లి గొంతు పెంచింది. చంద్రం చకచకా అటు నడిచాడు. "పద బండెక్కు-" అంటూ మాలక్ష్మిని రెండు చేతుల్తోనూ ఎత్తుకున్నాడు.

"ఓరి నీ నిస్సాకారం మండా... ఏమ్రోయ్! ఈ శని చచ్చిన వెధవ ఏం చేస్తున్నాడో చూడండ్రా - పెద్దంతరం చిన్నంతరం లేకుండా-" పేరమ్మ అరుపులకి పేకాటలో వాళ్ళు అక్కడికి చేరారు.

వాళ్ళు నోరు విప్పలేదు.

"-ఏంట్రా చంద్రం! ఏటా తొందర పాటుతనం! పెద్దబ్బాయి గారొచ్చేదాకా ఆగలేవంటా-" అంటున్నాడు పెద్దరైతు.

చంద్రం బండి మళ్ళించి తొట్టెలోకి ఎక్కి కొరడాతో అదిలించాడు ఎడ్లని...!

బండి కదిలింది.

మాలక్ష్మికి దెబ్బ తగలడమూ, చంద్రం జోరావరీగా బండి కట్టడమూ రెండు ప్రమాదాలు. వాటి మీద జనం వ్యాఖ్యానాలు, ఆగ్రహమూ సాగుతున్నాయి.

యూనియన్ లీడరు హయగ్రీవమూ, మానేజ్‌మెంట్ చదువుకున్న ప్రసాదరావూ, నాస్తికుడు మాధవరావు ఆ రెండు ప్రమాదాల మీదా ఎటూ తేల్చుకోలేకుండా నిలబడి పోయారు.

ఇంత జోరావరీ చేసాక ఈ వెధవలికి ధర్మం చెయ్యక్కర్లేదు - అనుకున్నాడు రామచంద్రం.

పల్లెటూళ్ళకు కట్టు తప్పుతున్నాయి - అనుకున్నారు పెద్దరైతులు.

ఆ మాత్రం చొరవలేకపోతే బ్రతుకు సాగదు అనుకున్నారు కూలీలు.

మాలక్ష్మి బండి ఎక్కగానే ఏడుపు ఆరంభించిన రాజ్యలక్ష్మి పోరు పెట్టినట్టు ఏడుస్తోంది.

స్తంభించిన గ్రామం నుంచి బయటపడింది బండి.

చెరువులోకి విసిరిన రాయి అలలను సృష్టించింది. అది నలుదిక్కులకూ సాగుతోంది. చెరువు గట్టున చెట్లు గాలికి ఊగుతున్నాయి. బండి రేపిన ధూళి రోడ్డు పక్కల పొదలకు ఎర్ర రంగు వేస్తోంది.

బండి సాగుతోంది.

దాన్ని నడుపుతున్న చంద్రం కేకలు వినిపిస్తున్నాయి. ●

